హ్యాట్రిక్ గెలుపే లక్ష్యం..!

- జహీరాబాద్ ఎంపీ స్థానంలో హ్యాట్రిక్ విజయానికి బీఆర్ఎస్ కార్యాచరణ
- ముఖ్యనేతలతో అభ్యర్థి గాలి అనిల్ కుమార్ వరుస సమావేశాలు
- ప్రభుత్వ వైఫల్యాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్లాన్
- బీఆర్ఎస్ చేసిన అభివృద్ధిని వివరిస్తూ ప్రచారం చేసేందుకు కసరత్తు
- బీఆర్ఎస్ క్యాడర్ కలిసికట్టుగా పనిచేసేలా కృషి

జహీరాబాద్‌లో ఇటీవల ముఖ్య నాయకులు, కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న అభ్యర్థి గాలి అనిల్ కుమార్

సంగారెడ్డి, మార్చి 22 (నమస్తే తెలంగాణ) : జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలో గెలుపే లక్ష్యంగా బీఆర్ఎస్ అడుగులు వేస్తోంది. ఇప్పటికే వరుసగా రెండుసార్లు గెలిచిన బీఆర్ఎస్ హ్యాట్రిక్‌పై గురిపెట్టింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ సూచనల మేరకు ఎంపీ స్థానాన్ని గెలవడానికి పార్టీ శ్రేణులు సిద్ధమవుతున్నారు. బీఆర్ఎస్ తరపున గాలి అనిల్‌కుమార్ పోటీ చేస్తున్నారు. కాంగ్రెస్ నుంచి సురేశ్ షెట్కార్, బీజేపీ నుంచి బీబీపాటిల్ బరిలో నిలిచారు. ప్రధాన పార్టీల అభ్యర్థులు ఖరారు కావడంతో గెలుపు కోసం బీఆర్ఎస్ కార్యాచరణను సిద్ధం చేసింది. బీజేపీ కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లి ఓటర్ల మద్దతు కూడగట్టడంపై బీఆర్ఎస్ దృష్టిపెట్టింది.

ఏడు అసెంబ్లీ స్థానాల్లో..

జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని జహీరాబాద్, అందోలు, నారాయణఖేడ్, కామారెడ్డి, ఎల్లారెడ్డి, జుక్కల్, బాన్సువాడ నియోజకవర్గాలు ఉన్నాయి. ఏడు నియోజకవర్గాల్లో ప్రజల మద్దతు కూడగట్టే పని బీఆర్ఎస్ మొదలుపెట్టింది. ఎన్నికల ప్రచారంపై ప్రధానంగా దృష్టిపెట్టింది. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఆదేశాల మేరకు ఎంపీ అభ్యర్థి గాలి అనిల్‌కుమార్ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటిస్తున్నారు. జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతో ఆయన సమావేశమవుతున్నారు. సంగారెడ్డి జిల్లాలోని జహీరాబాద్, నారాయణఖేడ్, అందోలు నియోజకవర్గాల్లో ముఖ్యనేతలతో సమావేశాలు నిర్వహించారు. జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, అందోలు మాజీ ఎమ్మెల్యే క్రాంతికిరణ్, నారాయణఖేడ్ మాజీ ఎమ్మెల్యే భూపాల్‌రెడ్డితో కలిసి నియోజకవర్గాల్లో పర్యటిస్తున్నారు. పార్టీ నాయకులతోనూ సమావేశం అవుతున్నారు. నియోజకవర్గస్థాయి ముఖ్యనేతలతో సమావేశాలు ముగియడంతో మూడురోజులుగా మండలస్థాయి నాయకులతో గాలి అనిల్‌కుమార్ సమావేశాలు నిర్వహిస్తున్నారు. జహీరాబాద్ నియోజకర్గంలోని న్యాల్‌కల్, ఝరాసంగం మండల నాయకులతో సమావేశం నిర్వహించారు. అల్లాదుర్గం మండల నాయకులతో సమావేశమయ్యారు. జహీరాబాద్ పార్లమెంట్ స్థానంలోని ఏడు నియోజకవర్గాల్లో బీఆర్ఎస్ మండలస్థాయి నాయకులతో గాలి అనిల్‌కుమార్ వరుసగా సమావేశాలు నిర్వహిస్తున్నారు. పార్టీ క్యాడర్ అంతా గెలుపు కోసం పనిచేయాలని కోరుతున్నారు.

ప్రభుత్వ వైఫల్యాలపై ఫోకస్..

కేంద్రంలోని బీజేపీ సర్కారు పదేండ్లలో జహీరాబాద్ పార్లమెంట్ అభివృద్ధికి ప్రత్యేకంగా ఎలాంటి నిధులు, ప్రాజెక్టులు మంజూరు చేయలేదు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి వందరోజులు దాటినా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడం లేదు. గ్యారంటీల అమలులో విఫలమైన విషయాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లేందుకు గాలి అనిల్‌కుమార్ సిద్ధమవుతున్నారు. కాంగ్రెస్ పాలనలో ప్రధానంగా రైతులకు ఇక్కట్లు ప్రారంభమయ్యాయి. కరెంటు కోతలు, సాగునీటి కొరత కారణంగా రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రైతుబంధు పూర్తిగా పడలేదు. పంట రుణమాఫీ అమలు కాలేదు. కాంగ్రెస్ ప్రజలకు ఇచ్చిన పలు హామీలు, పథకాలు ప్రారంభం కాలేదు. దీంతో కాంగ్రెస్ వైఫల్యాలను బలంగా ప్రజల్లోకి తీసుకువెళ్లేందుకు గాలి అనిల్‌కుమార్ సమాయత్తం అవుతున్నారు.

బీఆర్ఎస్ హయాంలో అభివృద్ధి..

కేసీఆర్ పాలనలో జహీరాబాద్ పార్లమెంట్‌లో జరిగిన అభివృద్ధి పనులను ప్రజలకు తెలియజెప్పనున్నట్లు గాలి అనిల్‌కుమార్ తెలిపారు. కేసీఆర్ సర్కార్ జహీరాబాద్ పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల అభివృద్ధికి బాటలు వేసింది. కేంద్రం నిధులు ఇవ్వకున్నా జహీరాబాద్‌లో నిమ్జ్‌లో మౌలిక వసతులకు నిధులు మంజూరు చేసింది. నిమ్జ్‌లో పెద్దఎత్తున పరిశ్రమలను ఏర్పాటు చేసేందుకు కృషి చేసింది. జహీరాబాద్‌లో పారిశ్రామిక కేంద్రంగా, ఆటోమొబైల్ హబ్‌గా కేసీఆర్ సర్కార్ మార్చింది. జహీరాబాద్, నారాయణఖేడ్ ప్రాంతాలను సస్యశ్యామలం చేసేందుకు బసవేశ్వర, సంగమేశ్వర పథకాలను కేసీఆర్ శంకుస్థాపన చేశారు. నారాయణఖేడ్, అందోలు, జహీరాబాద్ నియోజకవర్గాల్లో కేసీఆర్ సర్కార్ పెద్దఎత్తున అభివృద్ధి పనులు చేపట్టింది. ఈ విషయాలను గాలి అనిల్‌కుమార్ ప్రజల్లోకి తీసుకువెళ్లనున్నట్లు చెప్పారు.



పనుల పరిశీలన

నారాయణఖేడ్, మార్చి 22: నారాయణఖేడ్ మండలం చల్లగిద్ద తండాలో 15వ ఆర్థికసంఘం నిధులతో నిర్మిస్తున్న మురుగు కాల్వ నిర్మాణ పనులను శుక్రవారం పీఆర్ ఏఈ రాకేశ్ పరిశీలించారు. పనులను నాణ్యతతో చేపట్టాలని సూచించడంతో పాటు వేగవంతంగా పూర్తి చేయాలన్నారు.

అధికారుల విచారణ

జిన్నారం, మార్చి 22 : గడ్డపోతారం పారిశ్రామికవాడలోని స్టాండర్డ్ గ్లాస్ పరిశ్రమలో రియాక్టరు తయారు చేస్తుండగా జరిగిన ప్రమాదంలో కార్మికుడు తీవ్రంగా గాయపడ్డాడు. ఈ ఘటనపై ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ అధికారులు శుక్రవారం పరిశ్రమలో విచారణ జరిపారు. ప్రమాదానికి గల కారణాలను కార్మికులను, సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. పరిశ్రమ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన పాజిల్‌ను దవాఖానకు తరలించేందుకు అంబులెన్స్ లేకపోవడంతో ఆటోలో తరలించిన ఘటనపై అధికారులు ఆగ్రహం వ్యక్తం చేశారు. పరిశ్రమలో సేఫ్టీ, అంబులెన్స్, ఇతర సౌకర్యాలు తప్పనిసరిగా ఉండాలని సూచించారు. కనీస సౌకర్యాలు లేకుండా నిర్వహిస్తున్న పరిశ్రమపై తగిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

ఆర్థిక సాయం

బొల్లారం, మార్చి 22: మున్సిపాలిటీ పరిధిలోని జ్యోతినగర్‌కు చెందిన రాజు అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం స్థానికులతో విషయం తెలుసుకున్న కాంగ్రెస్ నాయకుడు ప్రవీణ్‌రెడ్డి బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. అంత్యక్రియలకు రూ.7 వేల ఆర్థికసాయాన్ని బాధిత కుటుంబ సభ్యులకు అందజేశారు. కార్యక్రమంలో శేఖర్, సాయి, వాసు పాల్గొన్నారు.

సహకార సంఘం ఎన్నిక

జిన్నారం, మార్చి 22 : రాళ్లకత్వ మత్స్య సహకార సంఘాన్ని శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. జిల్లా మత్స్య శాఖ అధికారి పర్యవేక్షణలో ఎన్నిక నిర్వహించారు. అధ్యక్షుడిగా ఆది నర్సింహులు, ఉపాధ్యక్షుడిగా ఆది బాలరాజ్, కార్యదర్శిగా చింత కృష్ణ ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా శ్రీనివాస్, రామస్వామి, శేఖర్, గోపాల్, యశోద, పుణ్యమ్మ ఎన్నికయ్యారు. అనంతరం నూతనంగా ఎన్నికైన కమిటీ సభ్యులకు నియామక పత్రాలను అందజేశారు.

దేశ రక్షణ బీజేపీతో సాధ్యం

జిన్నారం, మార్చి 22: దేశ రక్షణ బీజేపీతోనే సాధ్యమని, మోదీ మరోసారి ప్రధాని కావాలంటే వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో బీజేపీకి ఓట్లేసి గెలిపించాలని మెదక్ ఎంపీ అభ్యర్థి రఘునందన్‌రావు అన్నారు. శుక్రవారం జిన్నారం మండలంలోని ఊట్ల గ్రామ శివారులోని ఎన్ఆర్ఎస్ ఫంక్షన్ హాల్‌లో పార్టీ మండలాధ్యక్షుడు జగన్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యకర్తల సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా రఘునందన్‌రావు మాట్లాడుతూ బూత్‌స్థాయి నాయకులు తమ పరిధిలో ఉన్న ఓటరు జాబితాతో కేంద్ర ప్రభుత్వం చేసిన అభివృద్ధిని ఓటర్లకు వివరించాలన్నారు. కార్యక్రమంలో అదెల్లీ రవీందర్, ఎడ్ల రమేశ్, ప్రతాప్‌రెడ్డి, నర్సింగ్‌రావు, దోమడుగు రమేశ్, నాయకులు పాల్గొన్నారు.

పాదయాత్ర

జిన్నారం, మార్చి 22: జిన్నారం నుంచి కొడకంచి ఆదినారాయణ స్వామి ఆలయానికి హిందూ ధర్మ పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో భక్తులు శుక్రవారం పాదయాత్ర చేపట్టారు. అయోధ్యలో బాల రాముడి విగ్రహాన్ని ప్రతిష్ఠించిన రోజును పురస్కరించుకొని పాదయాత్ర చేపట్టారు. ఆదినారాయణ స్వామిని దర్శించుకొని భక్తులందరూ ప్రత్యేక పూజలు చేశారు. హిందూ పరిరక్షణ సమితి అధ్యక్షుడు ఆనంద్, ప్రతాప్ రెడ్డి, శ్రీధర్, బ్రహ్మేందర్, రాజిరెడ్డి, సింహారెడ్డి, రమేశ్, తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

CHANGE OF NAME

★I, D.DHANALAXMI (Old Name), R/o. H.No. 12-5-165/2/3, Ganesh Nagar, Siddipet Town & (Urban) Mandal, Siddipet Dist., T.S. I Changed My Name from D.DHANALAXMI to RAJURI LAXMI (New Name) for future purposes. NT-667

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్నీ గమనించగలరు.

ఎల్లమ్మ ఆలయంలో మంత్రి పూజలు

మునిపల్లి: మనుసాన్‌పల్లి రేణుకాఎల్లమ్మ ఉత్సవాల్లో పాల్గొన్న మంత్రి దామోదర రాజనర్సింహ

మునిపల్లి, మార్చి 22 : మండలంలోని పెద్దచెల్మెడ-మనుసాన్‌పల్లి గ్రామాల శివారులోని రేణుకాఎల్లమ్మ ఆలయ 7వ వార్షికోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఉత్సవాల్లో వైద్యారోగ్య, సైన్స్ అండ్ టెక్నాలజీ శాఖల మంత్రి దామోదర రాజనర్సింహ పాల్గొని ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మంత్రిని ఆలయ నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పూలమల, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఉత్సవాలకు వచ్చిన భక్తులకు అన్నదానం చేశారు.

వేంకటేశ్వరుడి సన్నిధిలో ఎమ్మెల్యే

తిరుమలలో స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే ప్రభాకర్

సంగారెడ్డి, మార్చి 22: తిరుమల వేంకటేశ్వర స్వామిని సంగారెడ్డి ఎమ్మెల్యే చింతా ప్రభాకర్ దర్శించుకున్నారు. శుక్రవారం ఉదయం సంగారెడ్డి జిల్లా, నియోజకవర్గ ప్రజలు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని వేంకటేశ్వర స్వామిని వేడుకున్నారు. ఈ ఏడాది సమృద్ధిగా వర్షాలు కురిసి అన్నదాతలు సంతోషంగా ఉండాలని కోరుకున్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో రాజేందర్, కాసాల బుచ్చిరెడ్డి, శ్రీనివాస్ గౌడ్ ముద్ద నాగన్న తదితరులు ఉన్నారు.

ఘనంగా ప్రపంచ నీటి దినోత్సవం



రుద్రారం స్కూల్‌లో జ్ఞాపికలను అందజేస్తున్న గీతం ప్రతినిధులు

పటాన్‌చెరు, మార్చి 22 : గీతం స్కూల్ ఆఫ్ సైన్సెస్‌లోని రసాయనశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ప్రపంచ నీటి దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. శుక్రవారం గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం హైదరాబాద్ ఆధ్వర్యంలో శాంతి కోసం జలం అనే ఇతివృత్తంతో ప్రపంచ నీటి దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఉమాదేవి మాట్లాడుతూ జనాభా పెరుగుదల, పారిశ్రామికీకరణ, వాతావరణ మార్పుల వంటి పెరుగుతున్న సవాళ్ల నేపథ్యంలో నీటి సంరక్షణ, ప్రాముఖ్యత పెరిగిందన్నారు. నీటి కొరతను పరిష్కరించడానికి అందరికి స్వచ్ఛమైన తాగునీటిని అందజేసేందుకు సమిష్టి కృషి అవసరమన్నారు. అనంతరం రుద్రారం జడ్పీహెచ్ఎస్‌లో విద్యార్థుల కు అవగాహన నిర్వహించారు. బీఎస్సీ విద్యార్థులు, అధ్యాపకులు నీటి సంరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. గోడ పత్రిక రూపకల్పన పోటీలు, ముఖానికి రంగులు వేసుకోవడం, రంగవల్లుల పోటీలు నిర్వహించారు. వీటిలో ప్రతిభను కనబర్చిన వారికి బహుమతులు అందజేసి ప్రశంసించారు. కార్యక్రమంలో రసాయన శాస్త్ర అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ టీబీ పాత్రుడు, డాక్టర్ ఉమ పాల్గొన్నారు.

రేపటి నుంచి అయ్యప్ప ఆలయ పున:ప్రతిష్ఠ

సంగారెడ్డి, మార్చి 22: అయ్యప్పస్వామి ఆలయ పున:ప్రతిష్ఠాపన వేడుకలు ఈనెల 24నుంచి 28వరకు జరుగుతాయని ఆలయ కమిటీ అధ్యక్షుడు కొక్కొండ శ్రీశైలం గురుస్వామి తెలిపారు. శుక్రవారం బైపాస్ రోడ్డులోని అయ్యప్ప స్వామి ఆలయంలో ఆలయ పున:ప్రతిష్ఠాపన కరపత్రాలను ఆశిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీశైలం మాట్లాడుతూ అయ్యప్ప స్వా మి ఆలయ పున:ప్రతిష్ఠాపన కార్యక్రమమాలనను ఐదురోజుల పాటు నిర్వహిస్తామన్నారు. సమావేశంలో లక్ష్మణ్‌గౌడ్, కోశాధికారి ప్రేమ్‌సాగర్, అరు ణ్, ప్రసాద్, వీర్‌కుమార్, సత్యనారాయణ, నరేశ్‌కుమార్, కొండయ్య పాల్గొన్నారు.

దంపతులు అదృశ్యం

అమీన్‌పూర్, మార్చి 22 : ఉద్యోగం వెతుక్కుంటామని వెళ్లిన భార్యాభర్తలు అదృశ్యమైన ఘటన అమీన్‌పూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. రంగారెడ్డి జిల్లా గాజుల రామారానికి చెందిన వంశీకృష్ణ (40), సాఫ్టవేర్ ఉద్యోగి శ్రీలత (33)భార్యాభర్తలు. కొంతకాలంగా అమీన్‌పూర్‌లో అద్దెకు ఉంటున్నారు. అయితే వీళ్లు జనవరి 31 వరకు తల్లిదండ్రులకు ఫోన్‌లో అందుబాటులో ఉన్నారు. ఆతర్వాత అందుబాటులోకి రాలేదు.తెలిసిన వారి వద్ద ఆరాతీసినా ఆచూకీ లభించలేదు. దీంతో తల్లిదండ్రులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

రైతు సంక్షేమానికి కృషి

డీసీఎంఎస్ చైర్మన్ మల్కాపురం శివకుమార్

డీసీఎంఎస్ కార్యలయంలో నిర్వహించిన మహాజన సభలో మాట్లాడుతున్న శివకుమార్

సంగారెడ్డి, మార్చి 22: కేసీఆర్ ప్రభుత్వం అన్నదాతల సంక్షేమానికి తీసుకున్న చర్యలను డీసీఎంఎస్ అమలు చేస్తుందని చైర్మన్ మల్కాపురం శివకుమార్ తెలిపారు. శుక్రవారం పట్టణంలోని డీసీఎంఎస్ కార్యాలయంలో ఉమ్మడి జిల్లా మహాజన సభ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన సంస్కరణలు నేటికీ అన్నదాతలకు అందుబాటులో ఉండటం విశేషమన్నారు. సభ్యులందరూ వ్యాపార అభివృద్ధికి సలహాలు, సూచనలు అందించి డీసీఎంఎస్ పురోభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్‌రెడ్డి, డీసీఎంఎస్ ఉపాధ్యక్షుడు అరి గె రమేశ్‌కుమార్, మార్క్‌ఫెడ్ డైరెక్టర్ జగన్మోహన్ రెడ్డి, డీసీసీబీ డైరెక్టర్ అనంతరెడ్డి, డీసీఎంఎస్ డైరెక్టర్లు, డీసీసీబీ డైరెక్టర్లు, డీసీఎంఎస్ వ్యాపార మేనేజర్ ఆంజనేయులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థిని గెలిపించాలి

హత్నూర, మార్చి 22: మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకట్‌రామిరెడ్డిని బీఆర్ఎస్ శ్రేణులు భారీ మెజార్టీతో గెలిపించాలని హత్నూర ఎంపీపీ వావిలాల నర్సింహులు అన్నారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ మాజీ సీఎం, బీఆర్ఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు కేసీఆర్ మెదక్ పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థిగా వెంకట్ రాంరెడ్డిని ప్రకటించడంతో ఆయన గెలుపునకు ప్రతి కార్యకర్త కృషి చేయాలన్నారు. నర్సాపూర్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే సునీతాలక్ష్మారెడ్డి సహకారంతో గ్రామగ్రామానా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను ఏకం చేసి మెదక్ పార్లమెంట్ నియోజకవర్గంలో బీఆర్ఎస్‌ను గెలిపించడానికి పాటుపడతామన్నారు.

ఎన్నికల సమావేశాలకు అనుమతి తప్పనిసరి

అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో పద్మజారాణి

సమావేశంలో మాట్లాడుతున్న డీఆర్వో పద్మజారాణి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 22: ఎన్నికల ప్రచారానికి సంబంధించిన కార్యక్రమాలకు ముందస్తు అనుమతులు తీసుకోవాలని అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, డీఆర్వో పద్మజారాణి స్పష్టం చేశారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని మినీ సమావేశ మందిరంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఆమె సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డీఆర్వో మాట్లాడుతూ సభలు, సమావేశాలు, వాహనాలకు, బహిరంగసభలకు అనుమతులన్నీ సువిధ యాప్‌లోనే పొందాలన్నారు. ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరిగేలా అన్ని పార్టీలు సహకరించాలన్నారు. ఎన్నికల నియమావళిని రాజకీయ పార్టీలు తప్పనిసరిగా పాటించాలన్నారు. అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పిస్తున్నామన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అతిక్రమిస్తే ఫొటోలు, వీడియోలను సీ విజిల్ ద్వారా ఫిర్యాధు చేయాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థి ఎన్నికల ఖర్చులు వివరాల కోసం కొత్త బ్యాంకు ఖాతా తెరవాలని పేర్కొన్నారు. బ్యాంకు ఖాతాల ద్వారా జరిగిన జమ, ఉపసంహరణలు, నగదు లావాదేవీల ఖర్చులకు సంబంధించిన రసీదుల వివరాలు నమోదు చేయాలన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభించిన డీఎస్పీ

నారాయణఖేడ్, మార్చి 22: పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్‌లో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం డీఎస్పీ వెంకట్‌రెడ్డి ప్రారంభించారు. ప్రయాణికుల దాహార్తి తీర్చేందుకు డిపో మేనేజర్ మల్లేశయ్య ప్రత్యేక చొరవ చూపి రెండు ప్రైవేట్ దవాఖానల సౌజన్యంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమని కొనియాడారు. దాతలు ముందుకొచ్చి ప్రజలకు ఉపయోగపడే మరిన్ని కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మల్లేశయ్య, ఆర్టీసీ మార్కెటింగ్ ఇన్‌చార్జి పాండు, దవాఖానఎండీ తముజ, వైద్యులు శ్రీనివాస్, సిబ్బంది అర్జున్ పాల్గొన్నారు.

చలివేంద్రాన్ని ప్రారంభిస్తున్న డీఎస్పీ వెంకట్‌రెడ్డి, డీఎం మల్లేశయ్య

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవాలి

జహీరాబాద్ జాతీయ రహదారిపై కవాతు నిర్వహిస్తున్న డీఎస్పీ, ఎస్సైలు, పోలీసులు

కోహీర్, మార్చి 22: పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతిఒక్కరూ ఓటుహక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని డీఎస్పీ రామ్మోహన్ రెడ్డి సూచించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో శుక్రవారం జహీరాబాద్ పట్టణంలోని జాతీయ రహదారిపై సీఆర్పీఎఫ్ బలగాలతో కలిసి కవాతు నిర్వహించారు. ప్రజల్లో ఉండే భయాన్ని తొలిగించేందుకు కవాతు నిర్వహిస్తున్నామని వెల్లడించారు. ప్రజలందరూ ధైర్యంగా ఉండాలన్నారు. సీఐ రవి, ఎస్సైలు లక్ష్మారెడ్డి, ప్రసా ద్, కిష్టయ్య, నరేశ్, సీఆర్పీఎఫ్ బలగాలు పాల్గొన్నాయి.

సిరిమయకుంట కాల్వ పరిశీలన

రామచంద్రాపురం, మార్చి 22: తెల్లాపూర్‌లోని జీబ్లాక్ ప్లాట్ల మీదుగా వెళ్లే గొలుసు కట్టు కాల్వలో మురం నింపుతుండడంతో స్థానికులు రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులకు ఫిర్యాదు చేశారు. దీంతో శుక్రవారం తహసీల్దార్ సంగ్రంరెడ్డి, ఇరిగేషన్ ఏఈ సంతోషి సిరిమయకుంట కాల్వను పరిశీలించారు. కాల్వలో మురం నిండి ఉండడాన్ని గమనించిన అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు. జీబ్లాక్‌కి సంబంధించిన ప్లాట్ యజమానులే కాల్వ ఆక్రమణకు పాల్పడుతుండవచ్చని అధికారులు భావిస్తున్నారు. కాల్వలో మట్టిని తొలిగించాలని గ్రామస్తులు డిమాండ్ చేస్తున్నారు. ఈ సందర్భంగా అధికారులు మాట్లాడుతూ సిరిమయకుంట గొలుసు కాల్వలో మురం నింపిన వారిని గుర్తించి చర్యలు తీసుకుంటామన్నారు. చెరువులు, కుంటలు, కాల్వాల ఆక్రమణలకు పాల్పడితే ఉపేక్షించేది లేదని అధికారులు హెచ్చరించారు.

సిరిమయకుంట కాల్వను పరిశీలిస్తున్న తహసీల్దార్ సంగ్రంరెడ్డి, ఇరిగేషన్ ఏఈ సంతోషి

స్వయం ఉపాధి పొందాలి

సంగారెడ్డి కలెక్టరేట్, మార్చి 22: స్వయం ఉపాధితో అభివృద్ధి చెందాలని ప్రాంతీయ సైనిక సంక్షేమ అధికారి సత్యశ్రీ పేర్కొన్నారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ప్రాంతీయ సైనిక సంక్షేమ శాఖ కార్యాలయంలో మాజీ సైనికులతో ముఖాముఖీ నిర్వహించారు. కార్యక్రమానికి మద్రాస్ రెజిమెంటల్ అధికారులు హాజరై మాజీ సైనికులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సత్యశ్రీ మాట్లాడుతూ మాజీ సైనికులు స్వయం ఉపాధి పథకాలను వినియోగించుకొని ఆర్థికంగా అభివృద్ధి చెందడానికి పలు సూచనలు చేశారు. దేశంలోనే మొదటిసారిగా తెలంగాణ రాష్ట్రం సైనిక సంక్షే మ శాఖను పూర్తిగా డిజిటలైజ్ చేసిందన్నారు. కార్యక్రమంలో మద్రాస్ రెజిమెంటల్ సెంట ర్ అధికారులు దిగ్విజయ్, సరస్వతి, ఉమ్మడి మెదక్ జిల్లాలోని మాజీ సైనికులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలి

హత్నూర, మార్చి 22: గ్రామాల్లో తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని హ త్నూర ఎంపీడీవో శంకర్ తెలిపారు. శుక్రవారం హత్నూరలో గ్రామ పంచాయతీ కార్యదర్శులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వేసవి దృష్ట్యా గ్రామాల్లో నీటిసమస్య ఎదురయ్యే అవకాశం ఉన్నందున నీటి సమస్య తలెత్తకుండా ముం దస్తు చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా పారిశుధ్యంపై దృష్టి సారించాలని సూ చించారు. కార్యక్రమంలో ఎంపీవో సువ ర్ణ, ఏఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సమావేశంలో ఎంపీడీవో శంకర్

సీఐటీయూతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

సమావేశంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు మల్లేశ్

జిన్నారం, మార్చి 22 : సీఐటీయూతోనే కార్మిక సమస్యలు పరిష్కారమవుతాయని జిల్లా అధ్యక్షుడు మల్లేశ్ అన్నారు. శుక్రవారం ఖాజీపల్లి పారిశ్రామికవాడలోని టీఐడీసీ పరిశ్రమ గేట్ మీటింగ్‌కు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సీఐటీయూతోనే వేతన ఒప్పందం సాధ్యమన్నారు. వేతన ఒప్పందం కోసం కార్మికులందరూ ఐక్యంగా పోరాడాలన్నారు. పోరాడితేనే సమస్యలు పరిష్కారం అవుతాయన్నారు. కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు రాజయ్య, యూనియన్ నాయకులు భాస్కర్‌రెడ్డి, చంద్రశేఖర్, సత్తయ్య, వెంకటేశ్వర్లు, కార్మికులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE AT : ZAHEERABAD.
I.A.No. 1227 OF 2022
IN
O.S.No. 132 OF 2020
Between:
Padmamma and others ...Plaintiffs
And
M.Ram Reddy (Died) L.Rs, and others ...Defendants
To
Rekha, W/o. Jitender Reddy, D/o. Late Ramreddy, Age: 33 yrs., Occ: Agriculture, R/o. Thumkumta Village, Zaheerabad Mandal, Sangareddy Dist., TS.
Please take notice, that the above named plaintiffs has filed the said case against you for partition and separate possession and above said I.A. for bring the L.Rs of Late Ramreddy on record, and the said matter is posted for your appearance and W.S/Counter if any on **04/04/2024,** if you have failed to appear before the Hon'ble Court on above said date at 10.30 A.M. either in person or though Advocate the matter will be decided in your absence.
// BY ORDER OF THE COURT //
Yours